మల్కాజిగిరిలో బీఆర్ఎస్‌దే గెలుపు

- రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే..
- హామీలు మరిచిన కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలి
- పందేండ్ల బీఆర్ఎస్ పాలనలో రామరాజ్యం
- బోడుప్పల్‌లో ఎమ్మెల్యే మల్లారెడ్డి చర్లపల్లి, హబ్సిగూడలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రచారం
- ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న పార్టీ శ్రేణులు

మజీద్‌పూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న రాగిడి రజినీ లక్ష్మారెడ్డి, నాయకులు



బోడుప్పల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిని ఆశీర్వదించి ఓటు వేయాలని ఓటరును కోరుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి,తదితరులు

బోడుప్పల్, ఏప్రిల్28: మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో కైవసం చేసుకుంటుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం బోడుప్పల్‌లోని పలు డివిజన్లలో పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, కార్పొరేటర్ శ్రీవిద్యచక్రపాణిగౌడ్‌తో కలిసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రం లేని రైతుబంధు, రైతుభీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు,మిషన్ భగీరథ, కాకతీయ, ఆసరా పింఛన్లు, గురుకులాల ఏర్పాటు లాంటి అద్భుత పథకాల సృష్టికర్త మాజీ సీఎం కేసీఆర్ అని కొనియాడారు. అబద్ధాల హామీలతో ప్రజలను ఏ మార్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలని ఆయన ఓటర్లను కోరారు.అనంతరం బోడుప్పల్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, కార్పొరేటర్ శ్రీవిద్యచక్రపాణిగౌడ్ మాట్లాడుతూ పందేండ్లలో రాష్ట్రంలో రామరాజ్యం నడిచింద ని, బీఆర్ఎస్‌కు అత్యధిక సీట్లు ఇచ్చి అండగా నిలవాలని ఓటర్లను ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు జగదీశ్వర్‌రెడ్డి,చక్రపాణిగౌడ్, విశ్వనాథ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

- **చర్లపల్లి:** బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించి ఓటును అభ్యర్థించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ, జైజవాన్‌కాలనీ తదితర ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ శిరిషాసోమశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ రామారావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మహిపాల్‌రెడ్డి, కుమార్‌స్వామిలతో కలిసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఎమ్మెల్యే ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ అందించేందుకు శ్రేణులు కృషి చేయాలని ఆయన సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలకు ఇరుపార్టీలకు తగిన బుద్ధిచెప్పాలన్నారు. కార్యక్రమంలోనాయకులు మణెమ్మ, రహీం, శిరిషారెడ్డి, మురళిపంతులు, శోభారాణి, శ్రీనివాస్, పద్మ, శ్రావణ్, రాములు, యాదగిరి,రామతులసీ,చిన్నారావు, స్వామి,కార్యకర్తలు ఉన్నారు.
- **రామంతాపూర్:** బీర్ఎస్ వైపే ప్రజలు ఉన్నారని డివిజన్ మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న నాగేశ్వరావు అన్నారు. ఆదివారం ప్రచారంలో భాగంగా డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీ, ఎండోమెంట్‌కాలనీ, ప్రాంతాల్లో కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు మధుసూదన్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,సూరశంకర్,పవన్, శీను, శంకర్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, ధనంజయ్‌గౌడ్,సాగర్,రవి, శ్రీను,ఆ నంద్ యాదవ్,బోని,ఆపిల్,శ్రీనివాస్, రామచంద్రాచారి,గోపిచారి, సంధ్య, జానకి,స్వప్న,రాధమ్మ,కుర్న లక్ష్మి,భాగ్య, సబి తా,తదితరులు పాల్గొన్నారు.
- **ఉప్పల్:** బీఆర్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడి, జనగాం మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో కలిసి హబ్సిగూడలోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.నాచారంలో కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ కాలనీలో పర్యటిస్తూ, కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు. చిలుకానగర్‌లో కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్ ప్రచారం నిర్వహించారు.
- **నేరేడ్‌మెట్:** కేసీఆర్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యమని నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి బద్ధం పరశురాంరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలమేరకు ఆదివారం వినాయకనగర్ డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి ఆయన కారు గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థిరాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- **ఘట్‌కేసర్:** పోచారం,ఘట్‌కేసర్ మున్సిపాలిటీల్లో ఆదివారం ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నేత చామకూర భద్రారెడ్డితో కలిసి ఇంటింటికీ ప్రచారం చేశారు. పోచారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఘట్‌కేసర్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పలు కాలనీల్లో చైర్మన్ కొండల్‌రెడ్డి, కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పర్యటిస్తూ,ప్రచారం నిర్వహించారు.
- **కీసర:** కీసరలోని పూలదుకాణాల వద్ద ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రజని, స్థానిక బీఆర్ఎస్ నేతలు గుర్రం శ్రీధర్‌రెడ్డి, నాయకపు వెంకటేశ్ ముదిరాజ్, రాగుల రమేశ్‌తో కలిసి అభివృద్ధి పథకాలకు కరపత్రాలను పంచుతూ కారు గుర్తుకు ఓట్లు వేసి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.
- **జవహర్‌నగర్:** బీఆర్ఎస్‌తోనే మల్కాజిగిరి ప్రగతి చెందిందని, రాగిడి గెలుపును ఎవరు ఆపలేరని మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపును కోరుతూ జవహర్‌నగర్ మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, సతీష్‌కుమార్, కోఆప్షన్‌సభ్యురాలు శోభారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.
- **మల్లాపూర్:** బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా ఆయన డివిజన్‌లోని బ్యాంక్‌కాలనీ, చండియానగర్, వెంకటరమణ కాలనీల్లో ఇంటింటికీవెళ్లి ఓటర్లను కలిశారు. మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డిలు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాళ్లతో ఇంటింటికీ ప్రచారం చేశారు.
- **మల్కాజిగిరి:** బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తామని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాకిశోర్ అన్నారు. ఆదివారం వెంకటాపురం డివిజన్ కాలనీల్లో ఇంటింటికీ ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో అనిల్‌కిశోర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.
- **పీర్జాదిగూడ :** బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం కార్పొరేషన్ పరిధి 11వ డివిజన్లో కార్పొరేటర్ యుగేంధర్‌తో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు, డివిజన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.
- **కాప్రా:** డివిజన్ పరిధి సాయిరాంనగర్‌లో డివిజన్ బీఆర్ ఎస్ నాయకుడు నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌గౌడ్, చంద్రం, పాండు, వెంకటేష్, సరోజ, తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.
- **మేడ్చల్:** బీఆర్ఎస్‌తోనే రాష్ట్రానికి మేలు జరుగుతుందని ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజనీ లక్ష్మారెడ్డి అన్నారు. శామీర్‌పేట మండలం మజీద్‌పూర్‌లో ఆదివారం ఇంటింటికీ ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లూబాయి, యూత్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సర్పంచ్ మోహన్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.
- **మేడ్చల్ రూరల్:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని సుతారిగూడ, లక్ష్మీనగర్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకారంలో ప్రతి ఒక్కరు ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు సంజీవ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, నాయకులు జనార్దన్‌రెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



హబ్సిగూడలో మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డితో కలిసి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బండారి

వెంకటాపురం డివిజన్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్

మల్లాపూర్‌లో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

వినాయకనగర్‌లో ప్రచారం చేస్తున్న పార్టీ ఇన్‌చార్జి పరశురాంరెడ్డి

కాప్రా పరిధి సాయిరాంనగర్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని సుతారిగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు

జమ్మిగడ్డ జై జవాన్ కాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరిషాసోమశేఖర్‌రెడ్డి



రామంతాపూర్ ఎండోమెంట్ కాలనీలో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న



కీసర మెయిన్‌రోడ్డులో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి సతీమణి రజని, శ్రేణులతో కలిసి ప్రచారం

నాచారంలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్



పీర్జాదిగూడలో ఓటును అభ్యర్థిస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ యుగేంధర్‌రెడ్డి

జవహర్‌నగర్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని వృద్ధురాలిని కోరుతున్న మాజీ మేయర్ కావ్య

పోచారం మున్సిపాలిటీలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న నాయకులు,కార్యకర్తలు.

10వ వర్ధంతి

మమతల మూర్తి, మమ్మల్ని అనురాగాల ఒడిలో లాలించి, ప్రేమకు ప్రతిరూపమైన మీ జ్ఞాపకాలు మా మదిలో పదిలం. మీరు మా నుండి దూరమై నేటికి 9 సంవత్సరములు గడిచినా మీ ప్రేమానురాగాలు, స్మృతులు మా కెంతో అపురూపం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనసారా ప్రార్థిస్తూ... బాధాతప్త హృదయాలతో..

భర్త: గూడూరు పెంటయ్య గౌడ్

కుమారులు - కోడళ్ళు:
గూడూరు కృష్ణా గౌడ్ - సత్యవతి
గూడూరు అశోక్ గౌడ్ - పుష్పలత

మాజీ సర్పంచ్, నాగారం
గూడూరు ప్రభాకర్ గౌడ్ - అరుణ
గూడూరు శ్రీనివాస్ గౌడ్ - జ్యోతి
గూడూరు ఆంజనేయులు గౌడ్ - సబిత

మాజీ వార్డు సభ్యులు - కౌన్సిలర్
గూడూరు చక్రపాణి గౌడ్ - లావణ్య
గూడూరు రమేష్ గౌడ్ - స్రవంతి
గూడూరు సుభాష్ గౌడ్ - సుమతి

నాగారం దమ్మాయిగూడ మున్సిపాలిటీల గౌడ సొసైటీ అధ్యక్షులు
గూడూరు సతీష్ గౌడ్ - శ్వేత

ఇట్లు: గూడూరు సతి అంజయ్యలు గౌడ్ (అంజన్న)
నాగారం మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్

కీ.శే. గూడూరు తుర్లమ్మ
జననం: 01.01.1942,
మరణం: 29.04.2014
నాగారం మున్సిపాలిటీ, కీసర మం.

కూతుళ్ళు - అల్లుళ్ళు:
ఎ. సువర్ణ - కీ.శే. పాండుగౌడ్
అర్. కస్తూరి - సత్యనారాయణ గౌడ్

ఆదరపుచు:
జి. కమలమ్మ, జి.శే. యాదయ్య గౌడ్
మనుమలు, మనుమరాండ్రు,
మునిమనుమలు, మునిమనుమరాండ్రు,
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు
గూడూరు వారి ఉమ్మడి కుటుంబం

ఘనంగా నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ

కీసర, ఏప్రిల్ 29: గోధుమకుంటలో శ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మండలంలోని గోధుమకుంట గ్రామంలో ఆదివారం ఆలయ నిర్వాహకులు నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పం చ్ ఆంజనేయులు, ఘనంగా స్వాగతం పలికి మల్లారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

బీజేపీలో పలువురు చేరిక

కీసర,ఏప్రిల్29: చీర్యాల్ గ్రామంలో ఆదివారం ఆ గ్రామ మాజీ వార్డుసభ్యురాలు డొంకని శాలిని, డొంకని రమేశ్, ఇంకా మామిడిపల్లి కమల్‌గౌడ్, రామగొని కృష్ణగౌడ్, బాల్‌రాజ్ నాయక్‌లతో పాటు పలువురు, యాద్గార్‌పల్లి గ్రామం నుంచి చింత శేఖర్‌ముదిరాజ్, కావాలి మల్లేశ్, ఆరేపల్లి రాజుతో పాటు మరో 30 మంది ఈటల సమక్షంలో ఆదివారం బీజేపీలో చేరారు.

ఖగోళ శాస్త్రంపై విద్యార్థులకు అవగాహన

చర్లపల్లి, ఏప్రిల్ 28 : వాతావరణ మార్పులపై అధ్యయనం అవసరమని ఉస్మానియా యునివర్సిటీ ఆస్ట్రోనామి ప్రొఫెసర్ డాక్టర్ రుక్మిణీ పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ ఈసీఐఎల్ చౌరస్తాలోని శ్రీ మేధా విద్యా మందిర్ స్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో ప్రొఫెసర్ డాక్టర్ రుక్మిణీ విద్యార్థులకు ఖగోళ శాస్త్రంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా జనవిజ్ఞాన వేదిక ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, జనవిజ్ఞాన వేదిక నాయకులు నాగరాజుప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు విద్యాసాగ ర్,జయరాజ్, మనోహర్, జీకే.రెడ్డి, జనవిజ్ఞాన వేదిక నాయకులు ఉన్నారు.

హబ్సిగూడ ప్రచారం

రామంతాపూర్: హబ్సిగూడ డివిజన్‌లోని రాంరెడ్డినగర్, వెంకట్ రెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీశ్ ఇంటింటా ప్రచారం చేశారు.కార్యక్రమంలోజిల్లా మహి ళా మోర్చా అధ్యక్షురాలు పద్మ, పాల్గొన్నారు.

కార్పొరేటర్‌కు కాలనీవాసుల కృతజ్ఞతలు

రామంతాపూర్,ఏప్రిల్ 28 : రామంతాపూర్ డివిజన్ సాయికృష్ణానగర్‌కాలనీలో డ్రైనేజీ పైప్‌లైన్ కోసం నిధులు మంజూరు చేయించినందుకు గాను ఆదివారం కాలనీ వాసులు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకాలనీ వాసులు విజయేందర్‌రెడ్డి,ఆర్ గోపి చంద్,అశోక్,సీహెచ్ శ్రీనివాస్‌రెడ్డి,కృష్ణ,పరుశురాం,మహేశ్ గౌడ్,హుస్సేన్,నవీన్,వెంకటేశ్,శేఖర్,చారి తదితరులు పాల్గొన్నారు.

NOTICE TO THE PUBLIC

Dated 27-04-2024

The general public herein notified that Late Sri P Krishna Choudary, S/o. Late P Appaiah was the original pattadar and possessor of properties i.e., (i) Sy. No. 21/B/U, admeasuring an extent of Ac. 0-03 Gts., (ii) Sy. No. 2/C/E, admeasuring an extent of Ac. 0-045 Gts., (iii) Sy. No. 30/A, admeasuring an extent of Ac. 4.14 Gts., (iv) Sy. No. 30/C, admeasuring an extent of Ac. 3.37 Gts., total admeasuring Ac. 8-185 Gts Situated at pudur village, keesara division, Medchal Malkajgiri district., he left behind registered will on the name of his grand daughter Smt. K Aparna, W/o. G Bhavani Prasad, vide Bk-3, CS No. 144/2021 and Document No. 141/2021, dated 01-09-2021 before SRO of S.R. Nagar.

Any person(s) having any claim, right, title, or interest in respect to the aforementioned properties are hereby cautioned to assert such claim(s) within 15 days from the date of this notice or inform to the below mentioned address and concerned MRO.

M/s. G. Shanti & Associates,
Near Kukatpally Courts Complex, Prashanth Nagar, Kukatpally, Hyderabad, Telangana - 500 072. Mobile No:- +91 98496 19000

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE, MEDCHAL-MLAKJGIRI DIST., AT :: KUSHAIGUDA.
I. A. No. 769 of 2022
In
O. S. No. 207 of 2021

Between:-
Chappidi Krishna Reddy, & two others.
...Petitioners/Proposed Defendant Nos.2 to 4.
And
Sri. Singi Reddy Laxma Reddy, & another.
...Respondents/Plaintiff/Defendant.
To,
Smt. Sangepu Vinathi, W/o.Kudumuri Partha Sarathy, aged about 47 years, Occ: Business, R/o. H.NO.5-63/1A, V V Nagar, Habsiguda, Hyderabad.
...Respondent No.2/Defendant.

Whereas the petitioners has filed the above I.A. under Order 1 Rule 10 to implead the petitioners as the defendant Nos.2 to 4 to the above suit, and in which the Hon'ble Court was passed orders to serve substitute service of summons to the Respondent No.2/defendant in the above I.A. Hence you are here by directed to be present before the Court on **18.06.2024, at 10.30 A.M.,** either in person or through Advocate, failing which the matter will be decided exparte against you.

// By Order of the Court //
M/s. KOMATIREDDY ANJI REDDY ADVOCATE
Off: H.No. 4-111/3, 1st Floor Lalitha Complex, Rampally 'X' Road, Nagaram (V), Keesara (M), Medchal-Malkajgiri Dist-500 083.
Ph: +91 **9542875129.**

మల్లారెడ్డి క్యాంపస్‌లో టెడ్ ఎక్స్ పోస్టర్ విడుదల

మేడ్చల్, ఏప్రిల్ 28 : సాంకేతిక, వినోదం, రూప కల్పన తదితర విభిన్న అంశాలతో ఈనెల 29న టెడ్ ఎక్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్ ప్రిన్సిపాల్ రామస్వామి రెడ్డి అన్నారు. ఆదివారం టెడ్ ఎక్స్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో సైన్స్, టెక్నాలజీ, కళలు, సంస్కృతి తదితర విషయాలపై చర్చ జరుగుతుందన్నారు. రేడియా జాకీ భార్గవి, సతీశ్ వర్మ, అజయ్, ప్రముఖ బాడీ బిల్డర్ నవీన్ చారి, ఆధునిక వ్యవసాయ విధానాలతో అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్న నేత్రారెడ్డి తదితరు ఈ కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులకు దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు. కార్యక్రంలో అధ్యాపక సమన్వయకర్తలు శివప్రసాద్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టెడ్‌ఎక్స్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ రామస్వామి రెడ్డి, అధ్యాపకులు

పీర్జాదిగూడ 1వ డివిజన్ బీఆర్ఎస్ కమిటీ ఎన్నిక

పీర్జాదిగూడ: ప్రతి కార్యకర్త కేసీఆర్ సైనికుల్లా పనిచేసి బీఆర్ఎస్ గెలపునకు కృషి చేయాలని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మేయర్, కార్పొరేషన్ అధ్యక్షుడు బండారి రవీందర్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 1వ డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ నూతన అధ్యక్షుడిగా కె.ఆంజనేయులు, ప్రధానకార్యదర్శిగా జి.గోపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడిగా అక్షిత యాదవ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రామకృష్ణ, ఎస్టీసెల్ అధ్యక్షుడిగా రామ్‌నాయక్, సలహాదారులుగా చిరంజీవులు, రమణరెడ్డిలను ఎన్నుకున్నారు.

అనంతరం నూతన కమిటీ ప్రతినిధులకు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, మేయర్ వెంకట్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.